## ముఖచిత్రం గురించి మూడు ముక్కలు




ఏప్రిల్ 7వ తేది, ఉగాది సందర్భముగా పాఠకులకు శుభాకాంక్షలు! రామాయణము, మహాభారతము వంటి కావ్యములను ఎంతమంది రచించినా, ఎన్ని రకాలుగా చెప్పినా, మళ్ళీ మళ్ళీ వినాలనిపిస్తాయి. కీ.శే. శ్రీ అయినాపురపు వేంకట సూర్య రామారావుగారు మనకు అందించిన ఈ కావ్యము అంతా కంద పద్యములలో సాగుతుంది. ఈ పుస్తకమును సెయింట్ లూయిస్ పట్టణములో రామాయణ స్మృతులు, స్వాతంత్ర్య సిద్ధి వంటి పద్య కావ్యములను జాతికి అందించిన శ్రీ రామనాథం గారు, పంచ సహస్రావధాని శ్రీ మేడసాని మోహన్ గారు, మరియు ఎందరో ప్రజ్ఞాశాలుర సమక్షంలో 2011ఆగష్టు మాసములో ఆవిష్కరించడం జరిగింది. దీని గురించి శ్రీ పేమూరి వేంకట రామనాధం గారు ఆయన గమనించిన కొన్ని విశేషములను, అలంకారములను, పద్యములోని అందచందములను, కథాగమనము గురించి చర్చించిన వ్యాసము వచ్చే సంచికలో ప్రచురిస్తాము. ఈ వ్యాసము ఇదివరకు న్యూజెర్సీ నుండి వెలువడే తెలుగుజ్యోతి అనే పత్రికలో ప్రచురింపబడినది.

రామనవమిని గుర్తు చేసుకుంటూ **శ్రీమత్కంద రామాయణము** నుండి ఒక పద్యము –

కం. రాముడు రఘుకుల జలనిధి
సోముడు, కరుణాకరుండు – సుగుణాన్విత, శ్రీ
రాముడు, శృంగార రసా
రాముడు రిపుభీము డితడు – లలిత గుణంబుల్.

ఎవరైనా ఈ కంద రామాయణ ప్రతులను పొందగోరిన క్రింది చిరునామాను సంప్రదించగలరు.

శ్రీ ఏ.వి. రాజేశ్వరరావు,
హెడ్మాస్టర్, మిసెస్. ఏ.వి.యన్. సి. హైస్కూలు
20-117-2
తెలకల వీధి
విశాఖపట్నం 530 001.
ఫోన్: (0891)2526234

మళ్ళీ జులై సంచికలో కలుద్దాం! - **సుశీ**.